9th - HAPPY - ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 292 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 4 జూలై 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 292 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 04 JULY 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# రాజధాని విధ్వంసంతో భవిష్యత్తును నాశనం చేశాడు

## జగన్‌పై చంద్రబాబు తీవ్ర విమర్శలు

- అమరావతి ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కష్టమంతా వృథా అయిందనే బాధ ఉందన్న ఏపీ సీఎం
- ఇన్వెస్టర్లకు ఆ భూతం, ఆ దుర్మార్గుడు ఇంకా ఉంటాడనే భయం ఉందని వ్యాఖ్య
- పజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభించాడని ఆగ్రహం
- 2004లో నేను కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్లో ఉండేదన్న చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఎంతో అభివృద్ధి చెందాల్సిన రాజధాని అమరావతిలో విధ్వంసం సృష్టించారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. రాజధాని అమరావతిపై ఆయన బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు.

వివరాలు 2లో..

## సమస్యలు తీరుస్తాను... కానీ కాస్త సమయం ఇవ్వండి

- కోటగుమ్మం రైల్వే జంక్షన్ బాధ్యతను తాను తీసుకుంటున్నానని వెల్లడి
- ప్రతి హామీ నాకు గుర్తుందన్న పవన్ కళ్యాణ్
- పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు వెల్లడి
- అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్న పవన్ కళ్యాణ్



పెన్ పవర్ డెస్క్: ఎన్నో సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తున్నారని... వాటిని తీరుస్తానని... కానీ కాస్త సమయం ఇవ్వండని జనసేన అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. అన్ని హామీలను క్రమంగా నెరవేరుస్తామన్నారు. తాగునీరు, సాగు, విద్య, వైద్యం, ఉపాధి హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రోడ్ల సమస్యలనూ త్వరలో పరిష్కరిస్తామని... కానీ కాస్త సమయం కావాలన్నారు. కోటగుమ్మం రైల్వే జంక్షన్ బాధ్యతను తాను తీసుకుంటున్నానని... ఎవరిని కదిలించాలో చెప్పండి...

వివరాలు 2లో..



## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

- జగన్‌పై ఉన్న కేసుల మీద తెలంగాణ హైకోర్టులో హరిరామజోగయ్య పిటిషన్
- జగన్ కేసులను రోజువారీగా విచారించాలని హైకోర్టు ఆదేశాలు
- తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా

పెన్ పవర్ డెస్క్: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్‌పై ఉన్న కేసుల గురించి దాఖలైన పిటిషన్ మీద తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. సీబీఐ కోర్టులో ఉన్న జగన్ కేసులను రోజువారీగా విచారించాలని

వివరాలు 2లో..




# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు.. కేటీఆర్ ఆగ్రహం

**ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కౌశిక్ రెడ్డిపై కేసు అన్న కేటీఆర్**

**ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడేది లేదని వ్యాఖ్య**

**ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధికి నిరసన తెలిపే హక్కు లేదా? అంటూ ధ్వజం**

**ప్రతిపక్షాల నోరు మూయించేందుకు ఈ కేసులన్న కేటీఆర్**



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయడం పట్ల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే ఆయనపై కేసు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడేది లేదన్నారు. 'ప్రజా సమస్యలను జడ్పీ సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ, కలెక్టర్ స్పందించకపోవడంతో కౌశిక్ రెడ్డి నిరసన తెలిపే యత్నం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధికి నిరసన తెలిపే హక్కు లేదా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. నిరసన తెలపడం ఆయన చేసిన నేరమా? అని కేటీఆర్ నిలదీశారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేసిన అంశాలపై ప్రభుత్వం దృష్టిసారించడంలేదని కేటీఆర్ తెలిపారు. ప్రతిపక్షాల నోరు మూయించాలనే కుట్రతో ఇలా అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే ఎమ్మెల్యేపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయటాన్ని తీవ్రంగా ఖండించిన కేటీఆర్.. దీన్ని దుర్మార్గపూరిత చర్యగా పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిపై కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# 'వైకుంఠపాళి ఆటలో పెద్ద పాము కేసీఆర్' అంటూ కాంగ్రెస్ ట్వీట్

**అయ్యగారి అవినీతి అన్నింటికీ పాకిందంటూ కాంగ్రెస్ ఆరోపణ**

**కేసీఆర్ ను మించిన పాము తెలంగాణలోనే లేదని వ్యాఖ్య**

**ప్రజలు కోరలు పీకి మూలకు కూర్చోబెట్టారని ట్వీట్**




తెలంగాణలో ఇందులో మాత్రమే ఉంది.. అందులో లేదని కాకుండా అన్నింటిలోకి కేసీఆర్ అవినీతి పాకిందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. రాష్ట్రంలో పెద్ద పాము కేసీఆరేనని, ఆయనను మించిన పాము వేరొకటి లేదని ట్వీట్ చేసింది. కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ హ్యాండిల్ లో ఈమేరకు పోస్ట్ పెట్టింది. పెద్ద పాము కేసీఆరేనని గుర్తించారు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఆయన కోరలు పీకి మూలకు కూర్చోబెట్టారని ట్వీట్ లో పేర్కొంది. అలాంటి పెద్ద పామే పాముల గురించి, తేళ్ల గురించి మాట్లాడటం విచిత్రమని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన మాటలతో బీఆర్ఎస్ పార్టీ ఓ ట్వీట్ చేసింది. 'కేసీఆర్ ముందే చెప్పిండు' అంటూ ట్వీట్ చేసిన ఈ వీడియోలో 'పొరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాంరాం.. కరెంటు కాటగలుస్తది.. కైలాసం వైకుంఠపాళి ఆటలో మళ్లీ పెద్ద పాము మింగినట్లైతది. మళ్లా మొదటికొత్తది కథ' అంటూ కేసీఆర్ చెప్పిన మాటలు ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం ఈ వీడియోను పోస్ట్ చేయగా.. గంట వ్యవధిలోనే 20 వేల మంది వీక్షించారు. ఈ వీడియోపై స్పందించిన కాంగ్రెస్ వెంటనే కౌంటర్ ట్వీట్ చేసింది.

# లైవ్ రిపోర్టింగ్‌లో పాక్ మహిళా జర్నలిస్టుకు భయంకర అనుభవం..

**ఎద్దుల ధరలపై వ్యాపారులతో మాట్లాడిన రిపోర్టర్**

**రిపోర్టింగ్ ఇస్తుండగా వెనక నుంచి దాడిచేసిన ఎద్దు**

**ఎగిరి అల్లంత దూరాన పడిన మహిళా జర్నలిస్ట్**

**వీడియోకు ఇప్పటికే మిలియన్‌కుపైగా వ్యూస్**



ఎద్దుల జంట ధరపై స్థానిక వ్యాపారులతో మాట్లాడుతూ లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న పాకిస్థానీ మహిళా రిపోర్టర్‌కు ఊహించని అనుభవం ఎదురైంది. రిపోర్టింగ్ ఇస్తుండగా ఓ ఎద్దు ఆమెపై దాడిచేసింది. దీంతో ఆమె అమాంతం ఎగిరిపడింది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. అయితే, ఇది సరిగ్గా ఎక్కడ జరిగిందన్న విషయం తెలియరాలేదు. వ్యాపారులు ఎద్దుల జంటలను రూ. 5 లక్షల కంటే తక్కువకు అమ్మేందుకు సిద్ధంగా లేరని ఆమె చెబుతుండగానే వెనక నుంచి వచ్చిన ఎద్దు కుమ్మి పడేసింది. ఆమె కేకలు వేస్తూ అంత దూరాన పడింది. చెల్లాచెదురుగా పడిన ఆమె మైక్రోఫోన్, మౌత్‌ను తీసుకొచ్చిన ఓ వ్యాపారి ఆమెకు అందించాడు. గాయపడిన ఆమె అతికష్టంగా లేచి నిలబడింది. ఈ వీడియోకు ఇప్పటికే మిలియన్‌కు పైగా వ్యూస్ వచ్చాయి. దీనిపై యూజర్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. లైవ్ రిపోర్టింగ్‌లో ఇదో అకస్మాత్తు పరిణామమని కొందరు కామెంట్ చేశారు. ఫీల్డ్ రిపోర్టింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని మరికొందరు సలహా ఇచ్చారు.

# రాజధాని విధ్వంసంతో భవిష్యత్తును నాశనం చేశాడు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమరావతి కోసం తాము పడిన కష్టం అంతా వృథా అయిందన్నారు. అయిదేళ్ల తర్వాత అమరావతిని చూసినప్పుడు తనకు ఎంతో బాధ కలుగుతోందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇంత కష్టపడితే రాజధాని పట్ల దుర్మార్గంగా వ్యవహరించారనే బాధ తనకు కలుగుతోందన్నారు. ఇది తనకు చేసిన ద్రోహం కాదని... జాతి ద్రోహమే అన్నారు. ఇక, రాజధానిని అభివృద్ధి చేసి... మాది అమరావతి అని చెప్పుకునే పరిస్థితి రావాలన్నారు.

**ఇన్వెస్టర్లకు ఆ భూతం, దుర్మార్గుడు ఉంటాడనే భయం ఉంది**

హైదరాబాద్‌ను పదేళ్లు కామన్ క్యాపిటల్‌గా చేశారని... ఇప్పుడు అది తెలంగాణకు మాత్రమే రాజధాని అన్నారు. ఈలోగా అమరావతిని అభివృద్ధి చేసుకుని వుండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తీరువల్ల పెట్టుబడిదారులకు నమ్మకం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మరలా సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడాలన్నారు. అలాగే, పెట్టుబడులు పెట్టేవారికి ఇప్పుడు భయం ఉందన్నారు. ఆ భూతం, దుర్మార్గుడు (జగన్‌ను ఉద్దేశించి) ఇక్కడే ఉంటాడు కదా... మేం రిస్క్ ఎందుకు చేయాలని వారు అనుకుంటారు కదా అన్నారు. అమరావతి బ్రాండ్ ఇమేజ్ పోయిందన్నారు. ఇప్పుడు ఎవరిని అడిగినా చేస్తాం.. చూస్తామని చెబుతున్నారని... ఇప్పుడు మనం ఆ నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు.

**ఒక వ్యక్తి అధికారంలోకి వచ్చి భావితరాల భవిష్యత్తును నాశనం చేశారు**

ఒక వ్యక్తి అధికారంలోకి వచ్చి... భావితరాల భవిష్యత్తును నాశనం చేశారని జగన్‌ను ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రజలు ఏం చేశారని రాజధానిలో విధ్వంసం సృష్టించారని ప్రశ్నించారు. మనం ఎన్ని చేసినా ఆ దుష్టశక్తి నుంచి అమరావతిని ఈ అయిదేళ్లు కాపాడుకోలేకపోయామన్నారు. కానీ ఇప్పుడు మనం అభివృద్ధి చేసుకునే సమయం వచ్చిందని చెప్పారు. మన యువతకు... ఇక్కడ అవకాశాలు లేక బయటకు పోతే పర్లేదు.. కానీ అవకాశాలు ఉండి బయటకు ఎందుకు వెళ్లాలన్నారు. అసలు రాజధానిని ధ్వంసం చేసిన వ్యక్తికి ఇక్కడ ఉండే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. అసలు ఇలాంటి వ్యక్తి రాజకీయాలకు అర్హుడా? అని మండిపడ్డారు. రాజధాని పరిస్థితి ఐదేళ్ల క్రితం ఎక్కడ ఉందో ఇప్పుడూ అక్కడే ఉందన్నారు. ఇంకా చెప్పాలంటే డ్యామేజ్ చేశారని ఆరోపించారు.

**ప్రజావేదిక నుంచి విధ్వంసం ప్రారంభం**

2019లో అధికారంలోకి వచ్చాక ప్రజావేదిక కూల్చివేత నుంచి విధ్వంసం ప్రారంభమైందని మండిపడ్డారు. ఆ తర్వాత మూడు రాజధానుల ప్రకటన, జీఎన్ రావు కమిటీ, కేబినెట్ సబ్ కమిటీ... ఇలా ఎన్ని విన్యాసాలు చేయాలో అన్ని విన్యాసాల ద్వారా విధ్వంసం చేశారని ఆరోపించారు. రాజధాని ప్రాంతంలో ఎన్నో వెసులుబాట్లు నిలిపివేశారన్నారు.

సింగపూర్ కన్సార్టియం వన్ అఫ్ ది బెస్ట్ అని... కానీ దానిపై ఆరోపణలు చేసి తప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాజధానిని మారుస్తామని చెప్పిన వారు చరిత్రలో లేరన్నారు. కానీ ఇలాంటి తిక్కవారి వద్ద కూడా రాష్ట్రాన్ని, రాజధానిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తామన్నారు. అసలు ఏపీ, రాజధాని ఓ కేస్ స్టడీ అన్నారు.

హ్యాపీ నెస్ట్ రూ.720 కోట్ల ప్రాజెక్ట్ అని... దీని ద్వారా ఆరోజు రూ.57 కోట్లు లాభం వచ్చి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ కాస్ట్ పెరగడంతో పాటు రూ.165 కోట్లు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి కానీ భవనాల నిర్మాణాల ఖర్చు పెరిగిందన్నారు. నాలెడ్జ్ ఎకానమీలోనే లక్షలాది ఉద్యోగాలు వచ్చాయని... అమరావతి అభివృద్ధి అయి ఉంటే ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కేవన్నారు.

తాను ముందుచూపుతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానన్నారు. ఈ నగరం అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. కానీ ఏపీలో ఈ అయిదేళ్ల పాలన కారణంగా వెల్త్ క్రియేషన్ తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2019లో జడ్జిల క్వార్టర్లు, ఐఏఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీల క్వార్టర్లు ఎలా ఉన్నాయో... ఇప్పుడు ఎలా ఉన్నాయో చూపించారు.

29 వేల మంది రైతులు రాజధాని కోసం 34 వేలకు పైగా ఎకరాల భూమిని ఇచ్చారన్నారు. రైతులు ఇచ్చిన భూమికి తాము ప్రతి సంవత్సరం పరిహారం ఇచ్చామన్నారు. దేశంలో ఏ నగరానికి లేని సౌకర్యాలు అమరావతికి ఉన్నాయన్నారు. మనకు కృష్ణా, గోదావరి రివర్ ఫ్రంట్ ఉందని... ఇన్ని వేల కిలో మీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదన్నారు. రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుందన్నారు.

**తాను 2004లో కంటిన్యూ అయి ఉంటే...**

తాను హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానన్నారు. 2004లో తానే కంటిన్యూ అయి ఉంటే హైదరాబాద్ వేరే లెవల్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధికి పదేళ్లు పట్టిందన్నారు. అమరావతికీ అదే వర్తిస్తుందన్నారు. తాను కంటిన్యూ అయి ఉంటే వేరేలా ఉండేదన్నారు. అయినప్పటికీ తాను పాజిటివ్‌గా ఆలోచిస్తానని... ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే ప్రారంభిస్తానన్నారు. వెనక్కి పోయే ప్రసక్తి లేదన్నారు. అభివృద్ధి కోసం ఎవరు సలహా ఇచ్చినా స్వీకరిస్తానన్నారు.

# సమస్యలు తీరుస్తాను... కానీ కాస్త సమయం ఇవ్వండి

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీకి వెళ్లి ఎవరితో మాట్లాడాలో చెప్పండి... తీసుకువచ్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

ఉద్యోగాలు లేవని... నీళ్లు రాలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రతి హామీ తనకు గుర్తుకు ఉందన్నారు. ఉప్పాడ తీరం కోత సమస్యకు పరిష్కారం చూపిస్తూ టూరిజంను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అందమైన కోస్టల్ రోడ్డును నిర్మిస్తామని వెల్లడించారు. పిఠాపురంలో సెరీకల్చర్‌ను అభివృద్ధి చేస్తామని, గొల్లప్రోలులో ఉద్యానపంటల కోసం శీతల గిడ్డంగిలు నిర్మిస్తామన్నారు. ఏ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లినా కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందిస్తున్నట్లు చెప్పారు.

పిఠాపురం ప్రజల విజ్ఞప్తులను తీసుకోవడానికి తాను ప్రత్యేక సిబ్బందిని నియమించానన్నారు. వారు ఏ వినతులైనైనా స్వీకరిస్తారని తెలిపారు. ఉపాధి, వైద్యం, శాంతిభద్రతల సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభుడి సాక్షిగా చెబుతున్నాను... మీకు రుణపడి ఉంటానని ప్రజలను ఉద్దేశించి అన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా తనలో ఎలాంటి మార్పు ఉండదన్నారు. ఈ అయిదేళ్లలో అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

- మొదటి పేజి తరువాయి

హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

జగన్ కేసులపై గతంలో హరిరామజోగయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసిందన్నారు. తదుపరి విచారణను హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

# మళ్లీ ఉచిత ఇసుక విధానం: చంద్రబాబు కీలక నిర్ణయం

**ఈ నెల 8వ తేదీ నుంచి అమలు చేయాలని దాదాపు నిర్ణయం**

**ఉచిత ఇసుక పంపిణీకి విధివిధానాలు తయారు చేస్తున్నట్లు మంత్రి వెల్లడి**

**ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయించినట్లు కొల్లు రవీంద్ర వెల్లడి**





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి తేవాలని దాదాపు నిర్ణయించారు. ఐదేళ్ల క్రితం నాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఉచిత ఇసుక పంపిణీ పథకాన్ని ఇప్పుడు తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకానికి సంబంధించి కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి.. ఆ కమిటీ ఆధ్వర్యంలో లోడింగ్, రవాణా చార్జీలను నిర్ణయించనున్నారు.

**ఇసుక పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు: కొల్లు రవీంద్ర**

ఇసుక విధానంతో ఐదేళ్ళుగా పేద ప్రజలను దోచుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఉచిత ఇసుక పంపిణీకి విధివిధానాలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇసుక నిల్వ కేంద్రాలపై దృష్టి సారిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకుందని ఆరోపించారు.

ఇసుక పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వర్షాలు పడినా ఇసుక పంపిణీకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీలో సాంకేతిక సమస్యలు రాకుండా చూసుకుంటామన్నారు

# టెట్, మెగా డీఎస్సీ పరీక్షలపై విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్!

**మెగా డీఎస్సీకి సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి వినతులు**

**స్పందించి... విద్యాశాఖ అధికారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్**

**పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయమివ్వాలని ప్రభుత్వం నిర్ణయం**



టెట్, మెగా డీఎస్సీ పరీక్షలకు సమయం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అభ్యర్థుల విజ్ఞప్తితో పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు సమయం ఇవ్వాలని ప్రభుత్వం అభిప్రాయపడింది. ఈ మేరకు టెట్ పరీక్షకు 90 రోజులు, డీఎస్సీకి 90 రోజుల సమయం ఇచ్చింది. సమయం కోరుతూ అభ్యర్థుల నుంచి అత్యధిక వినతులు రావడంతో మంత్రి నారా లోకేశ్ స్పందించారు. విద్యాశాఖ అధికారులతో సమీక్షించి నిర్ణయం ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మొత్తం ప్రక్రియను 6 నెలల్లో పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన వారికి కూడా మెగా డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇవ్వనుంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు షాక్.. జ్యుడీషియల్ కస్టడీ మరోసారి పొడిగింపు!

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. ఆమె కస్టడీని జులై 25 వరకు పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసిన నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆమెను కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ కేసు విచారణను రౌస్ అవెన్యూ కోర్టు జులై 25కు వాయిదా వేస్తూ, అప్పటి వరకు ఆమె కస్టడీని పొడిగించింది.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

## న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా నూతన కలెక్టర్ రాజకుమారి



**నంద్యాల, పెన్ పవర్, జులై 03:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాద పూర్వకంగా నంద్యాల కు బదిలీ అయిన కలెక్టర్ రాజకుమారి కలిశారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, కిందిస్థాయి అధికారులను సమన్వయపరచుకొని చక్కటి పరిపాలన అందించాలని సూచించారు. నంద్యాలలో అందరి అధికారులతో కలిసి పనిచేసే నంద్యాల జిల్లా అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే వివాదాస్పదమైన పనులను చేయకుండా అందర్నీ కలుపుకుంటూ

-4లో

## అనునిత్యం ప్రమాదాలకు డివైడర్ కు కేటాయించిన స్థలమే కారణం



**ఆత్మకూర్, పెన్ పవర్, జులై 03:**ఆత్మకూరు పట్టణములో నిత్యం రద్దీగా ఉండే కర్నూలు గుంటూరు రోడ్డు లో ద్విచక్ర వాహనాలు రోడ్డు దాటుతున్న క్రమములో అదుపు తప్పి క్రింద పడుచున్నారు, లేస్తున్నారు, వెళ్లిపోతున్నారు, కానీ ఆ క్రింద పడిన వాహనదారులు అటువైపు నుండి వేగంగా వచ్చే వాహనాల క్రింద పడే అవకాశం మెండుగా కలదు. కనుక తక్షణమే అధికారులు చర్య తీసుకోని ఇటువంటి ప్రమాదాలకు తెర దించాలని బాధిత ప్రజలు అధికారులను వేడుకొంటున్నారు. ఏదిఏమైనా ఆత్మకూరు పట్టణములో రోడ్డుకు రోడ్డుకు మధ్యలో గుంతలుగా ఉండడముతో వాహనదారులు వృద్ధులను తీసుకెళ్లాలి అంటే ఒక రోగంపోయి క్రొత్త రోగం వచ్చేవిధంగా ఉంది అని వాపోయారు. సమస్యలు చిన్నవిగా కనిపించిన ప్రమాదాలు పెద్దవిగా జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి అని బాధితులు బెంబేలు ఎత్తుతున్నారు. ఇటువంటి సమస్యలు త్వరగా తీరుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను రోడ్ల మరియు భవనాల శాఖ అధికారులు కలగ చేసుకోవాలని కోరుచున్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటన లో భాగంగా అందిన

# అర్జీల పరిష్కారం పై త్వరితగతిన చర్యలు చేపట్టండి





- అర్జీలను అర్థవంతంగా నాణ్యత తో పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్
- జూన్ 25, 26 వ తేదీలలో గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటన లో భాగంగా అందిన అర్జీల పరిష్కారం పై త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు..

**చిత్తూరు, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నందు వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తో కలిసి సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 25, 26 వ తేదీల్లో కుప్పం పర్యటనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అందిన 1140 అర్జీల పరిష్కారం పై సంబంధిత శాఖలు అర్జీల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ను సిద్ధం చేయాలన్నారు. అర్జీలలో పరిష్కరించ దగ్గవి వెంటనే పరిష్కరించాలని సర్వీస్ కు సంబంధించిన అంశాలు, ఆర్థిక సంబంధమైన అర్జీలకు సంబంధించిఉన్నతాధికారులకు నివేదికను పంపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన అర్జీలు అన్నింటిని ఆన్లైన్లో పొందుపరచాలని ఆధార్ నెంబరు మొబైల్ నెంబర్ లేని వారి వివరాలను సేకరించి ఆన్లైన్లో పొందుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి శాఖ వారీగా వారికి అందిన అర్జీలలో అర్జీకి సంబంధించిన పూర్తి వివరాల ను పరిశీలించి అర్థ వంతంగా పరిష్కరించాలన్నారు. మరో 10 రోజుల తర్వాత ఇదే అంశంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు..
ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎన్ రాజశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు..

## చిత్తూరు స్థానిక జడ్పీ హాలులో జడ్పీ సమావేశం



**చిత్తూరు, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల ఇచ్చే సూచనలు సలహాలు తీసుకొని జడ్పీ ద్వారా అభివృద్ధి పనులు చెప్పటడం జరుగుతుందని జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు.
బుధవారం ఉదయం స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు జడ్పీ సి ఈ ఓ. గ్లోరియా, జడ్పీ వైస్ చేరపర్సన్ కుమారి రమ్య,

-4లో

## అగ్ని ప్రమాదం లో పంట నష్ట పోయిన రైతు కు రూ. 35 వేలు ఆర్థిక సాయం ను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ కింద అందజేసిన జిల్లా కలెక్టర్...



**చిత్తూరు, జూలై 03 పెన్ పవర్ న్యూస్ :**
అగ్ని ప్రమాదం లో పంట నష్ట పోయిన రైతు జగన్నాథ నాయుడు కు రూ. 35 వేలు ఆర్థిక సాయం ను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ కింద జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుదవారం సాయంత్రం అందజేశారు...
వివరాలలోకి వెళితే...పెనుమూరు మండలం ఎల్లంపల్లి గ్రామం నకు చెందిన రైతు ఈ.జగన్నాథ నాయుడు వారి పొలం లో వేసిన నేరేడు పంట తో పాటు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు కూడా అగ్ని ప్రమాదానికి గురై మొత్తం కాలిపోవడం జరిగింది.ఈ విషయమై తనకు ఆర్థిక సాయం చేయవలసిందిగా పెనుమూరు తహసిల్దార్ వారిని అభ్యర్థించగా వారు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి పంపడం జరిగింది ..
ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వారు స్పందిస్తూ రైతు కు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ కింద రూ.35 వేలు ఆర్థిక సాయం ను అందజేశారు..

## న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తో భేటీ అయిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ





**నంద్యాల, పెన్ పవర్, జులై 03:**బుధవారం రాష్ట్ర సచివాలయం అమరావతిలో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేషియోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రివర్యులు పొంగూరు నారాయణ భేటీ అయ్యారు
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ ఏ విధంగా అభివృద్ధి చేయాలో చర్చించడం జరిగిందన్నారు. గత వైఎస్ఆర్సిపి పాలనలో మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేశారని, ఒక్క పని కూడా చేయకుండా మున్సిపల్ నిధులన్నీ స్వాహా చేశారని అభివృద్ధి నిల్ పబ్లిసిటీ ఫుల్ అనే విధంగా గత ప్రభుత్వ నాయకులు అవలంబించారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అలాంటివి ఏమీ ఉండవని కేవలం అభివృద్ధి పైనే తమ దృష్టి అంతా ఉంటుందని అన్నారు. నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ లోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దే బాధ్యత నాది అని ఫరూక్ తెలియజేశారు.
అనంతరం మంత్రివర్యులు నారాయణ మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధికి కావలసిన నిధులు కచ్చితంగా కేటాయిస్తామని, నంద్యాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

## చిత్తూరు ఉమ్మడి జిల్లాలో ఎం.ఎస్.ఎం.ఈ ల స్థాపనకు తోడ్పాటునందించండి.

**నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపండి.**

**కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ.**

**జితన్ రామ్ మాంఝీ గారికి వినతి పత్రాన్ని అందజేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు.**



**చిత్తూరు, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు తోడ్పాటును అందించాలని కేంద్రసూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి
జితన్ రామ్ మాంఝీ కి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పార్లమెంట్ సెషన్స్ కు హాజరైన దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం దేశరాజధాని ఢిల్లీలోని
కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి

-4లో

## మూన్నాళ్ళ ముచ్చటగా మారిన కోటి రూపాయల డ్రైనేజీ కాలువ



**ఖర్చు పెట్టే వరకేనా అధికారులు పర్యవేక్షణ మాత్రం శూన్యం.**

**బండి ఆత్మకూరు, పెన్ పవర్, జూలై 3:**బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని కొత్త కొట్టాల చివర యానాది కాలనీ నుండి కుందునది బ్రిడ్జి వరకు ఇటీవల కోటి రూపాయల డ్రైనేజ్ కాలువ ను నిర్మించి ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంకు కూతవేటు దూరంలో ఒక సైడు దాదాపు 10 మీటర్ల మేర కుప్ప కూలింది. దీంతో డ్రైనేజ్ నీరు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారిందని స్థానికులు తెలిపారు. నాణ్యత లోపంతో ఒక సైడు కుప్పకూలి మున్నాల ముచ్చటగా మారిందని ప్రజలు ఆరోపించారు. పలుచోట్ల డ్రైనేజీ పైన అక్రమ కట్టడాలు నిర్మించడం జరిగిందని, వాటిని తొలగించకపోతే ఈ ప్రకారంగానే మొత్తం డ్రైనేజీ అతి తక్కువ కాలంలోనే కూలిపోయే ప్రమాదం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుప్పకూలిన డ్రైనేజీని రిపేర్ చేయించాలని ప్రజలు కోరారు.

# చిత్తూరు స్థానిక జడ్పీ హాలులో జడ్పీ సమావేశం

- 3 పేజీ తరువాయి



స్త్రీ శిశు సంక్షేమ జడ్పీ స్టాండింగ్ కమిటీ చేరపర్సన్ భారతి లతో కలసి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశ ముల నిర్వహించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ముందుగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా లో ఎమ్మెల్యేలగా ఎన్నికైన సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నానుని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల ఇచ్చే సూచనలు సలహాలు తీసుకొని జడ్పీ ద్వారా జిల్లాలోని 14 నియోజకవర్గాల అభివృద్ధికి మనందరం అన్నదమ్ములు గా కలసి పని చేసి జిల్లాను

అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో నే చిత్తూరు జిల్లాను మొదటి స్థానంలో నింపుటకు ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అములు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రజలకు ముఖ్యమైనవి రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి, వీధి లైట్లు వీటి పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, నియోజకవర్గంలో అన్ని పంచాయతీ లలోని వాటర్ ట్యాంక్ లు పరిశీలించి, క్లినింగ్ చేయాలన్నారు. టిట్కో గృహాలు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని గృహ నిర్మాణ సంస్థ అధికారుల ను ఆదేశించారు. నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు ఎమ్మెల్యేల కు సలహాలు సూచనలు ఇవ్వాలని, ఎమ్మెల్యే ఇచ్చే సలహాలు సూచనలు తీసుకోన్నపుడే ప్రజలకు మంచి జరిగే అవకాశం ఉందన్నారు.

ఈ సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్ మాట్లాడుతూ గతం ప్రభుత్వం లో జడ్పీటీసీ సభ్యులకు ఎలాంటి గౌవరం లేదని జడ్పీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకురావడం చాలా బాధకలిగిస్తుందన్నారుఈ ప్రభుత్వం లో అందరికి గౌరవం ఉంటుందని ఎమ్మెల్యేలుగా మీ వెంట ఉండి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులకు అంచనాలు, పనుల పురోగతి, పూర్తి అయ్యిన పనులకు సంబంధించి పూర్తి డేటా ఇవ్వాలని సంబందించిన అధికారుల ను ఆదేశించారు. అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో రోడ్లు మరమ్మతులు చేపట్టాలని,కొన్ని గ్రామలలో గృహాల పై విద్యుత్ లైన్లు ఉండడం వల్ల, త్రాగునీటి సమస్యలు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబందించిన అధికారుల ను ఆదేశించారు.

ఈ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి వెంకట ముని ప్రసాద్ (నాని) మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామ సచివాలయలలో వ్యక్తి పేర్లు ఉన్నాయి వాటిని పరిశీలించి నివేదికను ఇవ్వాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని మండలంలో త్రాగునీటి సమస్య ఉందని అన్ని గ్రామాలు పరిశీలించి త్రాగునీటి సమస్యను పరిష్కరం చేయాలన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కరానికి జడ్పీ నుండి నిధుల మంజూరు చేయాలని జడ్పీ చైర్మన్, సీఈఓ చూచించారు. నియోజకవర్గం లో పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, జలవనరులు, విద్యుత్, రహదారులు %డ% భవనాలు,గృహ నిర్మాణం, శాఖ ద్వారా గత 5 సంవత్సరం లో జరిగిన పనులకు సంబంధించి పూర్తి డేటా అందజేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.యం థామస్ మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు మనందరం కలసి పని చేసి జిల్లా ను అభివృద్ధి చేద్దామన్నారు. మాకు ఎలాంటి కక్ష్య సాధింపులు ఉండవని, స్నేహ పూర్వకంగా ప్రజలకు సేవచేయలన్నదే మా లక్ష్యమన్నారు .ప్రజలకు మంచి ఆరోగ్యం అందించాలిని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశించారు. అర్హులకు పింఛన్లు, గృహాలు ఇవ్వకుండా, అనర్హులకు పింఛన్లు గృహాలు ఇవ్వడం జరిగిందని వీటిని పరిశీలించి నివేదికను అందజేయాలని, వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి కి సంబంధించి పూ ర్తి వివరాలనుఅందజేయాలన్నారు.ఎన్టీఆర్ జలాశయం ద్వారా 33 చెరువులను అనుసంధానం చేసి నీటి తో అన్ని చెరువులను నింపాలని, కృష్ణాపురం జలాశయా పూర్తి చేసి రైతులకు వ్యవసాయానికి నీరు ఇవ్వాలని జలవనరుల శాఖ ఎస్ ఈ నిఆదేశించారు. అధికారులు క్రమశిక్షణతో శుద్ధితో పని చేసి ప్రజల నుంచి ప్రశంసలు పొందాలని అధికారులకు చూచించారు.అధికారులను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశం మాకు లేదని,ప్రజలకు మంచి జరగలన్నదే మా యొక్క ముఖ్య ఉద్దేశమని, ఎమ్మెల్యేలు అధికారులు అందరం కలిసి కట్టుగా ప్రజలకు పనిచేదామని ఎమ్మెల్యేలు జడ్పీ చైర్మన్ కు జడ్పీటీసీ సభ్యులకు, అధికారులకు తెలియజేసారు.

పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం విభాగము, నీటి పారుదల శాఖ, విద్యుత్, ఆర్ %డ% బి, జాతీయ రహదారులు,డ్వామా,గ్రామీణాభివృద్ధి,వైద్య ఆరోగ్య, గృహ నిర్మాణ శాఖల పై సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ జిల్లాలో ఎమ్మెల్యేలు గా ఎన్నికైన గౌరవ శాసన సభ్యుల ను శాలువలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు.

సభ ప్రారంభం కాగానే ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వం కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినను జడ్పీ సమావేశం హాల్ నందు ముఖ్యమంత్రి ఫోటో పెట్టకపోవడం తో సభ్యులు ఆవేదనచెందారు.ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు పెట్టలేదని సభ దృష్టి కి తీసుకురాగా జడ్పీ చైర్మన్ తోరలో పెట్టడం జరుగుతుందని సభ్యులకు చూచించగా ముఖ్యమంత్రి ఫోటో కు ఎంత ఖర్చు అవుతుందని సభ్యులు అడగా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఫోటో ను తీసుకొచ్చి పెట్టడం జరిగింది. గత ప్రభుత్వం లో జడ్పీటీసీ సభ్యులకు ఎలాంటి గౌరవం ఇవ్వలేదని,నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కి సంబంధించి ఏర్పాటు చేసిన శిలాఫలకంపై జడ్పీటీసీ సభ్యుల పేర్లు పెట్ట లేదని, ఇంకా పై అలా జరగకుండా చూడాలని జడ్పీ చైర్మన్ చూచించారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీ సభ్యులు, యం పి పి లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా నూతన కలెక్టర్ రాజకుమారి

- 3 పేజీ తరువాయి



పోయి నంద్యాల జిల్లాకు సుపరిపాలన అందించాలని కోరారు

ఈ సందర్భంగా నంద్యాల జిల్లాకు నూతన బదిలీ అయినా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మంత్రివర్యులు ఫరూక్ సూచించినట్లు నంద్యాలకు సుపరిపాలన అందిస్తానని అందరినీ సమన్వయం చేసుకుంటూ పరిపాలన సాగిస్తానని తెలియజేయడం జరిగింది.

# ప్రాంతీయ వైద్యశాలను, పట్టుఉత్పత్తి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్





- అత్యవసర మందులు,వస్తువులను ఆరోగ్యశ్రీ నిధులలో కొనుగోలు చేయాలి
- పట్టుగూళ్ల ఉత్పత్తి పెంచుటకు చర్యలు చేపట్టండి
- అధికారులకు జిల్లాకలెక్టర్ ఆదేశాలు

**పలమనేరు,జూలై 03,(పెన్ పవర్):**పలమనేరు ప్రాంతీయ వైద్యశాలకు అవసరమైన అత్యవసర వస్తువులను ఆరోగ్యశ్రీ నందు కొనుగోలు చేయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం పలమనేరులోని ప్రాంతీయ వైద్యశాలను డి.సి.హెచ్.ఎస్ రాజశేఖరరెడ్డితో కలసి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రాంతీయ వైద్యశాలకు అవసరమైన ల్యాబ్ రీఏజెంట్స్ మరియు అత్యవసర మందులు, వస్తువులను ఆరోగ్యశ్రీ నిధుల నుండి కొనుగోలు చేయాలని, డిప్యుటేషన్ పై వెళ్ళిన వైద్యసిబ్బందిని వెనక్కు తీసుకురావాలని ఆదేశించారు.నవజాత శిశువులకు అవసరమగు వార్మర్స్ కొనుగోలు చేయుటకు, ఆపరేషన్ థియేటర్ లో అవసరమైన బాయిల్స్ ఆపరేటర్స్ కొనుగోలుకు కలెక్టర్ నిధుల నుండి రూ.2 లక్షలు వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ఉండాలని సూచించారు.వైద్యశాల ఆవరణలో పారిశుద్ధ్యం, ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చిన్నపిల్లల డాక్టర్,ఎముకల డాక్టర్, చర్మవ్యాధి నిపుణులు, జనరల్ ఫిజీషియన్, రేడియాలజిస్ట్ ల కొరత విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.మమతారాణి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈఅంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మమతారాణి, వైద్యులు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పట్టుగూళ్ల ఉత్పత్తి కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

అనంతరం పట్టుగూళ్ల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి రైతులు, రీలర్లతో చర్చించి పట్టుగూళ్ల ఉత్పత్తి ప్రక్రియను, పట్టుదారము ధరలను అడిగి తెలుసుకున్నారు. పట్టుగూళ్ల ఉత్పత్తి పెంచుటకు అవసరమైన సదుపాయాలను రైతులు,రీలర్ లను అడిగారు. పట్టుగూళ్ళ దిగుబడి పెంచుటకు అవసరమైన చర్యలు చేపట్టాలని పట్టుపరిశ్రమ శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మనోజ్ కుమార్ రెడ్డి, పట్టుపరిశ్రమల శాఖ జేడి శోభారాణి,ఏడి కిషోర్ నాయక్, గ్రైనేజ్ ఇంచార్జ్ నగేష్ ,పట్టు గూళ్ళ విక్రయకేంద్ర అధికారి అనిల్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీపీ యువరాజ్ మాటకు కట్టుబడి తనఆస్తిని ప్రజలకు రాసివ్వాలి





- వి.కోట టీడీపీనేతల డిమాండ్

**పలమనేరు జూలై 03,(పెన్ పవర్):**పలమనేరు నియోజకవర్గ పరిధిలోని వి.కోట మండల ఎంపీపీ యువరాజ్ మాటకు కట్టుబడి తనఆస్తిని ప్రజలకు రాసివ్వాలని టీడీపీనాయకులు డిమాండ్ చేశారు.ఈమేరకు బుధవారం వి.కోట మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద హైడ్రామా నెలకొంది.సార్వత్రిక ఎన్నికల ముందు ఎంపీపీ చేసిన సవాలపై నాయకులు నిలదీసారు. తెలుగుదేశం పార్టీకి మెజారిటీ వస్తే తనఆస్తి 25కోట్ల రూపాయలను మండల ప్రజలకు రాసిస్తానని ఎంపీపీ సవాల్ విసిరి అనంతరం ఆ ఊసే ఎత్తకపోవడం సరికాదని అన్నారు.

ఆమేరకు ఆస్తిని వెంటనే మండల ప్రజలకు రాసిఇవ్వాలని డిమాండు చేశారు.కుంబార్లపల్లి పంచాయతీలో టిడిపికి మెజారిటీ రావడంతో తన సవాలు మేరకు ఆస్తి రాసివ్వాలని, లేకుంటే ఎంపీపీ పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశం నేతలు డిమాండు చేశారు.

బుధవారం వైసీపీ ఎంపీపీ యువరాజ్ మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేశాడని తెలుసుకున్న టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున కార్యాలయం వద్దకు చేరుకున్నారు.అయితే సమాచారం తెలుసుకున్న ఎంపీపీ అక్కడకు రాలేదు. దీంతో అతని గత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ.ఎం.రంగనాథ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటినుండి మండలంలోని పంచాయతీలలో అభివృద్ధి కుంటుపడిందని వివిధ రకాల వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీ యువరాజ్ ఆఫీసుకు రాకుండా మండల నిధులను దుర్వినియోగం చేశాడని,చేస్తున్నాడని ఆరోపించారు. అదే విధంగా ఇటీవల డమేరియా వ్యాధితో చాలామంది బాధపడుతున్నారని, మురుగు కాలువలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నాడని,కావున ఎంపీపీ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. గతంలో కుంభార్లపల్లి పంచాయతీలో 25కోట్లు బెట్టింగ్ కట్టిన సంగతి విధితమే తెలుగుదేశం పార్టీకి కుంబార్లపల్లి పంచాయతీలో ఒక్క ఓటు మెజార్టీ వచ్చిన నేను 25 కోట్లు ఆస్తి రాసిస్తానన్న సంగతి విధితమే, దీనిపై ఆపంచాయతీ ప్రజలు ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నాకూడా చేపట్టారు.ఇందులో గ్రామస్తులు మాట్లాడుతూ.. యం.పి.పి చెప్పినట్లు ఆ 25 కోట్లు ఇస్తే మండలంలోని ఒక్కో పంచాయతీకి ఒక కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తామన్నారు.ఇదే కార్యక్రమంలో అదే పార్టీకి చెందిన మధురం దొడ్డి సర్పంచ్ దామోదర్ మాట్లాడుతూ.. నేను ఎన్నికలకు ముందు కొన్ని కాంట్రాక్ట్ పనులు చేశానని వాటికి సంబంధించిన 12 లక్షల రూపాయలు ఎంపీపీ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి డబ్బులు డ్రా చేసుకున్నాడని తెలిపాడు. ఇదే విషయమై ఎంపీపీని అడగగా మండల కార్యాలయం వద్దకు వస్తే నేను తీసుకున్న నీకాంట్రాక్ట్ డబ్బులు అక్షరాల 12 లక్షల రూపాయలు చెల్లిస్తానని తెలిపాడని ఆ విషయమై ఎంపీడీవో కార్యాలయం వద్దకు రాగా తను రాకుండా తెలుగుతమ్ముల్లను చూసిపారిపోయాడన్నారు. కావున నాకు రావలసిన డబ్బులు ఇవ్వకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటానని తెలిపాడు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈశ్వర్, రాంబాబు,హరినాథ్ రెడ్డి,నాగరాజు,శబరి, జనార్దన్ రెడ్డి,సోము, కొంగాటం గోపి,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తెలుగుదేశం నాయకులు వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్రౌపతి పంచ పాండవుల కళ్యాణోత్సవంకు హాజరైన పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్

**తవణంపల్లి, జూలై 03 పెన్ పవర్ న్యూస్** : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, దిగువమాగం గ్రామంలో మహాభారత యజ్ఞం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా బుధవారం ద్రౌపతి పంచ పాండవుల కళ్యాణోత్సవం నిర్వహించగా, ఈ కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. దిగువమాఘం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే మురళిమోహన్ కి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ధర్మరాజుల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం ద్రౌపతిదేవి... ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకుల సహదేవుల కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ద్రౌపతి అమ్మవారికి హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలను మురళీమోహన్ కి అందించారు.



# టిడిపి మండలనాయకులను సన్మానించిన ఫీల్డ్ అసిస్టెంట్లు.



**బంగారుపాళ్యం, జులై 03 పెన్ పవర్ న్యూస్ :**చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం, మండల కేంద్రంలో మండలానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు టిడిపి నాయకులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, ఎన్.పి.జయచంద్ర నాయుడు, భాష్యం వంశీ చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. టిడిపి విజయం సాధించినందుకు నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.7000 నుండి10000వరకు ఇస్తుండేవారని, గత 5 సంవత్సరాలుగా వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఏమాత్రం పట్టించుకోలేదని వారిబాధలను తెలియజేశారు. ఈ ప్రభుత్వంలోనైనా ఫీల్డ్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు ఉమ్మడి జిల్లాలో ఎం.ఎస్.ఎం.ఈ ల స్థాపనకు తోడ్పాటునందించండి.

- 3 పేజీ తరువాయి

జితన్ రామ్ మాంఝీ ని మర్యాద పూర్వకంగా కలిసి.., చిత్తూరు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎం.ఎస్.ఎం.ఈ లను స్థాపించం ద్వారా..

నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించిన వారవుతారని కేంద్ర మంత్రికి విన్నవించారు. అలాగే చిత్తూరు పార్లమెంటుకు సంబంధించిన అనేక అంశాలను మాంఝీ కి వివరించారు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఇందుకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ సానుకూలంగా స్పందించారు. చిత్తూరు పార్లమెంటు అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తామని ఆయన చిత్తూరు ఎంపీకి హామీ ఇచ్చారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.. ముఖ్యంగా చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దులో ఉండడంతో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణ పరిస్థితులున్న నేపథ్యంలో... చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకరించాలని కేంద్ర మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. చిత్తూరు జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని లెదర్ ఫ్యాక్టరీతోపాటు, నగిరి నియోజకవర్గంలో టెక్స్టైల్ పార్క్ , కుప్పం, పలమనేరు ప్రాంతాల్లో గుజ్జు పరిశ్రమలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలను చేపట్టేందుకు సహకరించాలని కోరినట్లు వివరించారు. వీటి ద్వారా ప్రత్యక్షంగా.., పరోక్షంగా అనేకమందికి ఉపాధి అవకాశాలు దక్కే అవకాశం ఉందని, కేంద్రమంత్రికి వివరించినట్లు ఆయన తెలిపారు. వీటన్నిటిపై ఇప్పటికే తాను అధ్యయనం చేసానని చెప్పిన దగ్గుమళ్ళ ప్రసాద రావు దీనికి అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వాన్ని సహాయ సహకారాలు అందించాలని తాను కోరినట్లు తెలియజేశారు. కేంద్ర మంత్రి కూడా ఇందుకు సానుకూలంగానే స్పందించారని ఆయన వెల్లడించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథం వైపు తీసుకెళ్లడమే తన ముందున్న ఏకైక లక్ష్యమన్నారు. చిన్న తరహా, మధ్యతరహా పరిశ్రమలను తీసుకొని రావడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు వీలవుతుందన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు వీలవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో తాను ఓ విజన్ తో ముందుకెళ్తున్నట్లు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు తెలియజేశారు. తనను గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా పనిచేస్తానన్నారు.

# నేడు జరగబోయే దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ కు నంద్యాల జిల్లా డివైఎఫ్ఐ మద్దతు

**నంద్యాల, పెన్ పవర్, జులై 03:** కేంద్రం ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలలో జరిగిన అవకతవగల పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాలు ఈనెల 4న దేశ వ్యాప్త విద్యా సంస్థల బందు కు పిలుపునిచ్చిన నేపథ్యంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ఎస్. ఎస్ శివ తెలిపారు. బుధవారం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలో ఇప్పటికే 65 సార్లు పేపర్లు లీకులు అయ్యాయన్నారు. ఇది లీకుల ప్రభుత్వమని కొనియాడారు. నీటి పరీక్షలలో జరిగిన అవకతవకుల కారణంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందన్నారు. నీట్ లో అవకతవకలు జరిగాయని స్పష్టంగా అర్థమవుతున్నా పార్లమెంటులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, విద్యాశాఖ మంత్రి దీనిపై చర్చించకపోవడం నిస్సిగ్గుగా ఉందన్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ భవిష్యత్తు అన్యాయం జరిగిందని తల్లిదండ్రులు వాపోతున్నారని అయినా జరిగిన ఈ పేపర్ లీక్ లో బాధ్యుల పైన పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. కావున నీట్ పేపర్ లీక్ లలో జరిగిన అవకతవగలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్



చేస్తున్నామన్నారు. కావున లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన తీరుని నిరసిస్తూ దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు జులై 4న బందు కు పిలుపునివ్వడం జరిగిందని ఈ బందు కు డివైఎఫ్ఐ నంద్యాల కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ప్రత్యక్షంగా ఇబ్బందులు పాల్గొంటామని కావున జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ కు సహకరించాలని విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు సాయి, నడిగడ్డ మా భాష, బొగ్గు లేని సాయి, సహాయ కార్యదర్శి బన్నీ, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## 7న జరుగు మాదిగ జన జాతర ను జయప్రదం చేయండి- లింగాల స్వాములు



**నందికొట్కూరు పెన్ పవర్ జులై 03**:ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఈనెల ఏడో తేదీన జరుగు మాదిగ జన జాతర సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాదిగ బుధవారం పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు లోకేష్, ప్రభాకర్ ఆధ్వర్యంలో జన జాతర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ వేల శతాబ్దాల మాదిగ జాతి చరిత్రలో మాదిగలకు ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది ఎంఆర్పీఎస్ ఉద్యమం. 1994 జులై 7 న ప్రకాశం జిల్లా ఈదుముడు లో పురుడు పోసుకున్న ఉద్యమం ఈ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఒక వైపు షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం పోరాడుతూనే సమాజంలో ఉండే ప్రజల కోసం ఏదైనా మంచి చేయాలని ఒక మంచి తపనతో గుండె జబ్బుల పిల్లల కోసం ఉద్యమం చేసి ఆరోగ్యశ్రీ కార్డు పొందడానికి ఎమ్మార్పీఎస్ కారణమైందన్నారు. అదే సమయంలో అన్ని కులాల్లో ఆయా కుటుంబాల్లో ఉండే ఎస్సీ ,ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ అగ్రకుల నిరుపేదలైన వికలాంగుల కోసం ఉద్యమం చేసి వారికి పెన్షన్ సౌకర్యం కల్పించిన ఘనత కూడా ఎమ్మార్పీఎస్ దే నన్నారు. 1994 ముందు ఎలాంటి కుల సంఘం లేదు. అలాంటిది 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో పురుడు పోసుకున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని కుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు. ఇంత పెద్ద చరిత్ర ఉన్న మాదిగ దండోరా పుట్టిన మాదిగల పుణ్యస్థలం ఈదుముడిలో జరుగు మాదిగ జన జాతరకు జిల్లాలోని మాదిగలు మాదిగ ఉపకులాలు వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశముల లో పాల్గొన్న ఎమ్మెల్యే లు



**చిత్తూరు, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరులో బుధవారం ఉదయం స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశముల లో ప్రసంగిస్తున్న జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, స్థాయి సంఘ సమావేశముల లో పాల్గొన్న చిత్తూరు, పూతలపట్టు, జి డి నెల్లూరు, చంద్రగిరి ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కె.మురళీమోహన్, డాక్టర్ థామస్, పులివర్తి వెంకట ముని ప్రసాద్ (నాని) ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జడ్పీటీసీ సభ్యులు, యం పి పి లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు.

## విద్యా ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



**బంగారుపాళ్యం, జూలై 03 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యంలోని మోగిలిమిట్టూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా ప్రత్యామ్నాయ పాటశాల ల సమన్వయ కర్త అజయ్ కుమార్ రెడ్డి విద్యా ప్రవేశ కార్యక్రమంలో భాగంగా సందర్శించి పాఠశాల లో బడిలో చేరని పిల్లలను బడి బయటి పిల్లల ను సర్వే లో పాల్గొని వారిని బడికి వచ్చే విధంగా అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోగిలి మిట్టూరు, మోగిలి వారిపల్లె, లక్ష్మీ పురం, మోగిలి గాండ్ల పల్లె మొదలగు గ్రామాలలో బడి బయటి పిల్లల నమోదు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పి. నాగేశ్వర రావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంగల్ రెడ్డి, సి ఆర్ పి ప్రేమలత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే ధ్యేయం

**చిత్తూరు, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** రాష్ట్రంలో రాజ్యసభలను ధర్మ పాలన మొదలైందని జనసేన టిడిపి బిజెపి కూటమి నేతలు వెల్లడించారు.

రాష్ట్రంలో కూటమి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సచివాలయాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటంతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని బుధవారం చిత్తూరులో జనసేన జిల్లా కార్యదర్శి దేవినేని యశ్వంత్ , బిజెపి జిల్లా కార్యదర్శి రామమూర్తి , టిడిపి నాయకులు కుమార్ తదితరులు చేపట్టారు.



ఈ సందర్భంగా బిజెపి నాయకులు రామమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.

## తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూరగాయలు వితరణ




**పలమనేరు జూలై 03,(పెన్ పవర్):**పలమనేరు పట్టణంలోని శ్రీవారి సేవకులు కాపుపల్లి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కిషోర్ స్వామి,ట్రాన్స్పోర్ట్ యజమాని మోహన్ రెడ్డి మరియు ఎల్లంపల్లి అమర్నాథరెడ్డి కలిసి సొంతనిధులతో పదిటన్నుల కూరగాయలను తిరుమల శ్రీవారి నిత్యాన్నదాన కేంద్రానికి తరలించారు.ఈసందర్భంగా కిషోర్ స్వామి మాట్లాడుతూ.. స్వామివారి సేవకు అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు అత్యధికంగా ఉన్నదని అయినా స్వామివారికి పంపించాలనే సంకల్పంతో కూరగాయల కొని పంపిస్తున్నామని తెలిపారు.ఇందుకు సుమారు ఒకటిన్నర లక్షల రూపాయల విలువైన కూరగాయలను స్వామివారికి పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు, సోమశేఖర్ నాయుడు ఓ.కే.ఆర్ మండీయజమాని తదితరులు పాల్గొన్నారు.

## మహాభారత యజ్ఞం ప్రజా జీవితానికి స్ఫూర్తిదాయకమని తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి గల్లా అరుణకుమారి



**దిగువ మాగం, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** మహాభారత యజ్ఞం ప్రజా జీవితానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గల్లా అరుణకుమారి తెలిపారు. బుధవారం చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, తన స్వగ్రామం అయిన దిగువమాగంలో మహాభారత యజ్ఞా లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంట మొక్కల కుమార్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ద్రౌపతి సమేత పాండవ కళ్యాణోత్సవం కార్యక్రమంలో ధర్మకర్త ఉమాపతి రెడ్డి, దిగుమగం ధర్మరాజుల ఆలయ ధర్మకర్తలు నాయుడు శ్రీధర్ నాయుడు, మాజీ సర్పంచ్ కుమార్ నాయుడు, దిగువమాగం సర్పంచ్ గోపి తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి మీడియాతో మాట్లాడారు దిగువమాగం ధర్మరాజుల దేవస్థానం ఆధ్వర్యంలో గత 500 సంవత్సరాలుగా మహాభారత యజ్ఞం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఈ యజ్ఞంలో పాల్గొని ఉద్యమంలో పాల్గొని పాల్గొని సర్వ శుభాలు పొందుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గత గత 15 రోజులుగా గ్రామంలో మహా భారతీయ యజ్ఞం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నాం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు యజ్ఞానికి హాజరై విజయవంతం చేస్తున్నట్లు గల్లా అరుణ్ కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన గ్రామస్తులు ద్రౌపతి కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

## కేంద్రప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి.

- బిజెపి శ్రీకాళహస్తి నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్
- జి పాండు.



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 02:**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లేబర్ ఇన్సూరెన్స్ పథకం ప్రభుత్వ ఉద్యోగులు తప్పు మిగిలిన వారు అంతా లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని సద్వినియోగం చేసుకొవాలని భాజపా శ్రీ కాళహస్తి నియోజకవర్గ సోషియల్ మీడియా కన్వీనర్ జి. పాండు ఓ ప్రకటనలో కోరారు. బుధవారం నాడు పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులే అని అయన అన్నారు. ఏడాది కి 22 రూపాయలు ప్రీమియం లెక్కన అయిదు సంవత్సరాల ప్రీమియం ఒక్కసారిగా బ్యాంక్ నందు చెల్లించి రేషన్ కార్డు, ఆధార్ కార్డు,జిరాక్స్, బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలని తెలిపారు. ఈ పథకానికి18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులని తెలిపారు. లేబర్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6,00000 అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహం కోసం 30,000 అందించడం జరుగుతుంది. అలాగే ప్రసవం సమయంలో క 30,000/- రూ చొప్పున రెండు సార్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 1 సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్దిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉందని. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ. చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు. అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ అని అన్నారు. కావున ప్రజలు అందరూ లేబర్ ఇన్సూరెన్స్ పథకంలో చేరాలని పిలుపునిచ్చారు. వివరాల కోసం మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) %వీూణు/వీ=ూ% కార్యాలయం నందు సంప్రదించాలనికోరారు.

## ఆర్మ్డ్ రిజర్వు ఆర్.ఐ. అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన బి.సుధాకర్.



**చిత్తూరు, జూలై 03 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా ఆర్మ్డ్ రిజర్వు ఆర్.ఐ. అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తున్న నీలకంటేశ్వర రెడ్డి ఇటీవల డి.ఎస్పీ గా ప్రమోషన్ పొంది అప్పా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు బదిలీపై వెళ్లారు.చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు హెూం గార్డ్స్ ఆర్.ఐ. గా విధులు నిర్వర్తిస్తున్న బి.సుధాకర్ ఈరోజు ఉదయం ఆర్.ఐ. అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించారు.

## మెకానిక్ డే సందర్భంగా మండలంలో టూవీలర్ మెకానిక్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేసిన మెకానిక్ లు.






**బంగారుపాళ్యం, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా మండలంలోని మెకానిక్ లు బుధవారం కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని, మొదటగా ప్రభుత్వ కళాశాల బయట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి టూవీలర్ మెకానిక్ పేరుతో జై మెకానిక్ అనే నినాదాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న సమయంలో దాదాపు 150 మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుత మంత్రి నారా లోకేష్ గతంలో బంగారుపాళ్యం మండల పర్యటన విచ్చేసినప్పుడు టు వీలర్ మెకానిక్ లకు ఒక కాలనీ ఏర్పాటు చేస్తామని, తమకు ఒక భవన నిర్మాణం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై పూతలపట్టు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ కు రెప్రెంటిజషన్ ఇవ్వాలని మెకానిక్ సంఘ సభ్యులు కలసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చిత్తూరు ఇస్మాయిల్, అధ్యక్షులు పురుషోత్తం నాయుడు, ఉపాధ్యక్షులు చిట్టి, మురుగ బాల, సంతోష్, జాకీర్, కార్యదర్శి కె.నజీర్ ఉప కార్యదర్శి సి.సతీష్, కార్యవర్గ సభ్యులు షమీముల్లా, షౌకత్ గౌస్ బాషా రబ్బాని విజయ్, అస్లాం, దిలీప్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుతున్న గంగవరం సచివాలయ ఉద్యోగులు



**పలమనేరు జూలై 03,(పెన్ పవర్):**గంగవరం మండల ప్రజాపరిషత్ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా కొందరు ఉద్యోగులు మానవత్వం చాటుకొని సర్వత్రా ప్రశంసలు అందుకున్నారు.
మేలుమాయి పంచాయతీ చిన్నమనాయనపల్లికి చెందిన పెన్షన్ లబ్ధిదారుడు శ్రీరాములు తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో కేన్సర్ చికిత్స పొందుతుండగా అదే సచివాలయం నందు పని చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ రాకేష్ తిరుపతికి వెళ్లి సదరు వ్యక్తికి పించన్ అందజేసిన విషయం తెలిసిందే. అలాగే
కల్లుపల్లి గ్రామానికి చెందిన రామచంద్ర మూర్తి వేలూరు సీఎంసీ ఆసుపత్రి నందు చికిత్సలో ఉండగా అదే సచివాలయం నందు పని చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ అన్నూరు శ్రావణి అక్కడికి చేరుకొని సదరు పెన్షన్ దారుకు ఫించన్ అందించారు.
మామడుగు పంచాయతీ కంచిరెడ్డిపల్లికి చెందిన బి.శాంతమ్మ స్విమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా అదే సచివాలయం నందు పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి మహిళా పోలీస్ షణ్ముగ ప్రియ తిరుపతి ఆసుపత్రికి వెళ్లి ఫించన్ అందజేశారు. ఇబ్బందుల్లో ఉన్న ఫించన్ దారులకు, ప్రభుత్వం అందజేసిన పెన్షన్ మొత్తాన్ని వ్యయప్రయాసలకోర్చి అందజేసి మానవత్వం చాటుకున్న ఉద్యోగులను పలమనేరు ఏపీఎన్జీజిఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు ప్రత్యేకంగా అభినందించారు.
వీరితో పాటు రికార్డు స్థాయిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసిన మండలం నందలి అందరు గ్రామసచివాలయ ఉద్యోగులను గంగవరం ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి,ఈఓ పీఆర్డీ తిరుమల గోపాలప్రసాద్ తదితరులు అభినందించారు.

# ఉపాధి హామీ పనులు కల్పించి, గతంలో చేసిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలి: వ్యవసాయ కార్మిక సంఘాలు

**ఉపాధి పనులు కల్పించకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని ఎంపీడీవో కు వినతి పత్రం.**



**బండి ఆత్మకూరు, పెన్ పవర్ జూలై 03:**బండి ఆత్మకూరు మండలం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ఉపాధి కూలీలు బుధవారం ధర్నా చేశారు. మండలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున రైతులకు మరియు కూలీలకు పనులు లేక ఇతర ప్రదేశాలకు వలస పోతున్నారు. ప్రభుత్వం వెంటనే మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలి. ప్రతి ఉపాధి కూలీకి 600 రూపాయలు వేతనం ఇవ్వాలనీ, గతంలో పనిచేసిన ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో ఉపాధి కూలీలకు పనులు కల్పించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియ జేశారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడీవో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కార్యదర్శులు వి. సుబ్బరాయుడు, ఎం. డేవిడ్ సంఘం సీనియర్ నాయకులు రామచంద్రుడు మరియు మండల కమిటీ సభ్యులు శాంతయ్య, సుధాకర్ వెంకటేశ్వర్లు, చంద్రపాల్ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయండి




**నందికొట్కూరు, పెన్ పవర్, జులై 03:**నంద్యాల జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించిన ఏపీ సీడ్స్ విత్తనాభివృద్ధి సంస్థ కనుమరుగవుతుందని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు అగ్రికల్చర్ కార్యాలయంలో నందికొట్కూరు రైతులు ఆశ 87 19 రకం కంది విత్తనాలను కొనుగోలు చేసి పంట వేయడానికి తీసుకెళుతుండగా పరిశీలించడం జరిగింది అన్నారు. రైతులతో మాట్లాడి అనంతరం మీడియాతో ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ రాష్ట్రానికే తలమానికంగా ఉన్న ఏపీ విత్తనాభివృద్ధి సంస్థను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా గత రెండు మూడు సంవత్సరముల నుండి తెలంగాణ టీ.ఎస్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని సబ్సిడీ విత్తనాలను మన రాష్ట్రంలో పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విత్తనాలను రైతులు వేయాలంటే ఈ ప్రాంతంలో దిగుబడి రాదని పంటను వేయడానికి రైతులు సుముఖంగా లేరన్నారు. ఇంత టెక్నాలజీ పెరుగుతున్న విత్తనాలను మన రాష్ట్రంలో నంద్యాల ప్రాంతంలో అభివృద్ధి చేయకుండా పక్క రాష్ట్రాల నుంచి తెప్పించుకోవడం ఏమిటని ప్రశ్నించారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా జూపాడు బంగ్లా మండలం లో నేషనల్ సీడ్స్ ఫారం భూములు దాదాపు 1800 ఎకరాల భూములు ఉన్నాయని, గతంలో ఆ సీడ్స్ ఉత్పత్తి వల్ల ఉమ్మడి రాష్ట్ర నలుమూలలకు విత్తనాలను రైతులకు అందించడం జరిగిందని, అలాంటి భూములను ప్రైవేటు కంపెనీలకు దారదత్తం చేసి ఫారం భూములను నిర్వీర్యం చేయడం వల్ల ఈ ప్రాంత రైతులు పంటలు పండక నష్టపోవడం జరుగుతుందన్నారు. అందువలన ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆలోచించి ఏపీ సీడ్స్ విత్తనాభివృద్ధి సంస్థను అభివృద్ధి చేసి రైతులకు విత్తనాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు సోమన్న, వి.సుధాకర్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని నగరి రూరల్ సర్కిల్ మరియు సర్కిల్ పరిదిలోని నింద్ర మరియు విజయపురం పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసిన జిల్లా





- కొత్త చట్టాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా అన్ని గ్రామాలలో మరియు కాలేజీలలో అవగాహన సదస్సులు నిర్వహించాలి.
- పోలీస్ స్టేషన్ లు మరియు పరిసర ప్రాంతాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ.

**నగరి, జులై 03 పెన్ పవర్ న్యూస్ :** పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్ డి పి ఎల్., పి.డి.ఎస్ రైస్, తదితర అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలి. మహిళా పోలీసుల ద్వారా విద్యాసంస్థలలో అవగాహన సదస్సులు నిర్వహించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మైనర్ లపై జరిగే అఘాయిత్యాలు, అనర్థాలపై తెలియజేయాలి.
అమ్మాయిలను మోసగించడం, వేధించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. సర్కిల్ పరిధిలో నమోదైన హత్యకేసులకు గల కారణాలపై అధ్యయనం చేసి నియంత్రణకు కృషి చేయాలి. కీలక హత్య కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి ఛార్జిషీట్లు గౌరవ కోర్టులకు సమర్పించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ లను సందర్శించి నియంత్రణ చర్యలు చేపట్టాలి. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి.ఆర్., పి.సి. తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు. సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో నగరి రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్బరామి రెడ్డి, నింద్ర ఎస్.ఐ. రామచంద్ర, విజయపురం ఎస్.ఐ జయప్ప మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలకించి ఆశీర్వదించిన బొజ్జల బృందమ్మ.



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.జూలై 02.**ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ గత రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సామాజిక భద్రతా పింఛన్లను అందుకున్న లబ్దిదారుల విజ్ఞాపనను ఆలకించి, నిండు మనస్సుతో ఆశీర్వదించిన బొజ్జల బృందమ్మ.
సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనడానికి ఈరోజు స్థానిక జయరాం రావు వీధికి విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారి తల్లి బొజ్జల బృందమ్మ పెన్షన్ లను అందుకున్న కొందరు లబ్దిదారులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా పింఛను దారులను కలవడానికి వెళ్ళిన బృందమ్మతో కొందరు లబ్దిదారులు మాట్లాడుతూ, మూడు వేల నుండి నాలుగు వేలకు పెన్షన్ ను పెంచి, ఏప్రిల్ మాసం నుండి పెంపుదల వర్తింప చేసి మొత్తం ఏడు వేల రూపాయలను తమకు అందించి, తమకు అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.
కుటుంబ సభ్యుల చేత తమ పనులు చేయించుకుంటూ, కదలలేని స్థితిలో ఉన్న హమీదా బేగం అనే యువతికి సాధారణ వికలాంగులకు ఇస్తున్నట్లుగా పింఛను ఇవ్వడం తెలుసుకున్న బృందమ్మ ఆ యువతి యొక్క దీన స్థితిని చూసి చలించిపోయి, ఆమెకు మరొక సారి వైద్యుల చేత పరీక్ష చేయించి పూర్తి స్థాయిలో పింఛను అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, రియాజ్, హబీబ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, బిజెపి శ్రీ కాళహస్తి సోషియల్ మీడియా కన్వీనర్ పాండు, కృష్ణమూర్తి, భాస్కర్, మణి, వంశీ, శేషు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపిక్ యాడ్లో సత్తా చాటిన తొట్టంబేటి శివకుమార్.



**పెన్ పవర్ – శ్రీకాళహస్తి,జూలై 03.** ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో శ్రీకాళహస్తి విద్యార్థి తొట్టంబేటి శివకుమార్ తమ సత్తా చాటాడు.పట్టణంలోని ఎంజీఎం స్కూల్ విద్యార్థులు 2023-24 సంవత్సరం నందు ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో స్టేట్ టాపర్స్ గా నిలిచారు.వి.ధరణి కార్తిక స్టేట్ సెకండ్ ర్యాంక్ మాథ్స్ సబ్జెక్ట్ బి.నిఖిల్ రవి సాయి స్టేట్ సెవెంత్ ర్యాంక్ మాథ్స్ సబ్జెక్ట్ లిఖిత్ కుమార్ స్టేట్ 15 ర్యాంక్ సైన్స్ సబ్జెక్ట్ నందు ర్యాంకులు సాధించారు.రౌండ్ నెంబర్ వన్ 168/208 స్టూడెంట్స్ కి గాను సెలెక్టెడ్ ఫర్ రౌండ్ టు.రౌండ్ నెంబర్ 2 ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు స్టేట్ టాప్ ర్యాంక్స్ సాధించారు.6 మంది విద్యార్థులు ఎక్సెన్స్ మెడల్ ర్యాంక్స్ సాధించారు.36 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ 16 మంది విద్యార్థులు, సెకండ్ క్లాస్16 మంది విద్యార్థులు,థర్డ్ క్లాస్ 16 మంది విద్యార్థులు వీళ్ళందరికీగాను ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ నుండి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా 2023-24 వ సంవత్సరం ఎంజీఎం స్కూల్ గోల్డెన్ స్కూల్ అవార్డు గా నామినేటెడ్ అవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఎంజీఎం స్కూల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో జరిగిందిని, అన్నారు.ఈ కార్యక్రమం భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు ఎంజీఎం స్కూల్ హెడ్ మాస్టర్ ముని రత్నం నాయుడు మెడల్స్ ని, సర్టిఫికెట్స్ అందజేశారు.

# సామాజిక న్యాయ కమిషన్ రాష్ట్ర సెక్రటరీగా కాగితాల మధు.



**పెన్ పవర్ – తొట్టంబేడు.జూలై 03.**జాతీయ మానవ హక్కుల సామాజిక న్యాయ కమిషన్ ( నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్.ఎన్ హెచ్ ఆర్ఎస్ జెసి ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటరీగా కాగితల మధు మరల నియమితులయ్యారు, ఎన్ హెచ్ ఆర్ ఎస్ జె సి రాష్ట్ర సెక్రటరీగా కాగితాల మధును నియమిస్తూ ఈ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతబ్ రాయ్ ఆదేశాలు జారీ చేశారు, ఈ సందర్భంగా కాగితాల మధు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన, పాలకుల పైన ఉందని అన్నారు, వీటిపై అవగాహన లేకపోవడం నేడు అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు, అదేవిధంగా ధనిక, పేద లింగ బేధం లేకుండా ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవించి అవకాశం ఉందని అన్నారు, వాటికి ఇబ్బంది కలిగితే ఎవరు ఉపేక్షించాల్సిన అవసరం లేదన్నారు,అదేవిధంగా ఎక్కడైనా ఎవరికైనా తమ హక్కులకు భంగం కలిగించినట్లు భావిస్తే, తమకు అన్యాయం జరిగిందనుకుంటే తన దృష్టికి తీసుకొస్తే,వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు, ప్రజల హక్కుల గురించి సమాజం, యువత, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగ మహిళలు,సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు, నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతబ్ రాయ్, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సేవలు ఆదర్శనీయం.-బొజ్జల బృందమ్మ.





**పవర్ – శ్రీకాళహస్తి.జూలై 03.**హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాళహస్తి పూసల వీధి నందు సంస్థ అధినేత మునీర్ బాషా ఆధ్వర్యంలో150వ నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు, ప్రత్యేక ప్రతిభావంతులకు, పేదలకు నిత్యవసర సరుకులను, దుప్పట్లను, పంపిణీ చేశారు , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పాల్గొని, పేదలకు నిత్యవసర సరుకులను దుప్పట్లను అందజేశారు .అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు బొజ్జల బృందమ్మను ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ.హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు, ప్రతి ఒక్కరు హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకొని పేదలకు తమ వంతు సహాయం చేయాలని కోరారు, తన వంతు సహాయంగా ఈ సంస్థకి ప్రతినెల 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని తెలియజేశారు, ఇక తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రతినెల 6000 రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛను అందజేస్తున్నారని ,తమ ప్రభుత్వం కూడా పేదవారిని ప్రత్యేక ప్రతిభావంతులని ఆదుకునే కార్యాచరణ చేపడుతున్నారని తెలియజేశారు.

# బుద్ధి, జ్ఞానం ఉంటే అమరావతిని వ్యతిరేకించడు: రాజధానిపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల

**అమరావతిలో అభివృద్ధి ఆగిపోయిందన్న చంద్రబాబు**

**అమరావతిపేరుకు అందరూ అంగీకరించారన్న ఏపీ సీఎం**

**సైబరాబాద్‌ను నిర్మించి అభివృద్ధి చేశానన్న చంద్రబాబు**

**ల్యాండ్ పూలింగ్‌లో విన్ విన్ పద్ధతిని అవలంబించానని వెల్లడి**

**సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చిందన్న ఏపీ సీఎం**



రాజధాని అమరావతిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం శ్వేతపత్రం విడుదల చేశారు. ఉద్యోగ, ఉపాధి కోసం తాను అమరావతిని నిర్మించాలని చూస్తే... జగన్ విధ్వంసం సృష్టించారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక విద్యార్థులు ఇక్కడి నుంచి వెళ్ళిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన అరాచక పనుల కారణంగా వరల్డ్ క్లాస్ క్యాపిటల్‌గా మారాల్సిన అమరావతి ఇప్పుడు దెబ్బతిన్నదన్నారు. అమరావతిలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు.

### అమరావతి పేరుకు అందరూ అంగీకరించారు

రామోజీరావు కూడా రీసెర్చ్ చేసి తనకు అమరావతి పేరునే సూచించారన్నారు. దీనికి కేబినెట్ నుంచి ప్రజల వరకు అందరి ఆమోదం లభించిందన్నారు. రాజధానికి శంకుస్థాపన చేసిన సమయంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి నీరు, మట్టిని, అలాగే దేశంలోని ప్రతి పుణ్యక్షేత్రం నుంచి నీరు, మట్టిని తీసుకువచ్చామన్నారు. ప్రధాని మోదీ పార్లమెంట్ సాక్షిగా యమునా నీటిని, మట్టిని తీసుకువచ్చారన్నారు. అమరావతికి ప్రధాని మోదీ ఫౌండేషన్ వేశారని... రాజధానికి సహకరిస్తామని చెప్పారన్నారు. అమరావతికి కేంద్రం సహకారం ఉంటుందని హామీ ఇచ్చారన్నారు.

### బుద్ధి జ్ఞానం ఉన్న వ్యక్తి వ్యతిరేకించడు

అమరావతి చరిత్ర సృష్టించే నగరమన్నారు. శాతవాహనుల కాలంలోనే అమరావతి కేంద్రంగా పాలన జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా సమదూరం ఉన్న ఏకైక ప్రాంతం అమరావతి అన్నారు. అందుకే దీనిని రాజధానిగా నిర్ణయించినట్లు చెప్పారు. బుద్ధి జ్ఞానం ఉన్న ఏ వ్యక్తి కూడా రాజధానిగా అమరావతిని వ్యతిరేకించరన్నారు. కరుడుగట్టిన ఉగ్రవాది కూడా అమరావతిని అంగీకరిస్తాడన్నారు. బ్రిటిష్ మ్యూజియంలో అమరావతికి ఓ గ్యాలరీ ఉందన్నారు.

### సైబరాబాద్‌ను నిర్మించాను

తాను ఉమ్మడి ఏపీకి సీఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు ఉండగా... తాను వచ్చాక సైబరాబాద్‌ను నిర్మించానన్నారు. తొమ్మిదేళ్లలో సైబరాబాద్‌కు ఒక ఎకోసిస్టంను తయారు చేశామన్నారు. పద్ధతి ప్రకారం... ప్రణాళిక ప్రకారం ఈ నగరాన్ని అభివృద్ధి చేశామన్నారు. హైటెక్ సిటీని అభివృద్ధి చేయడం కోసం తాను ఆ రోజు 14 రోజుల పాటు అమెరికాలో ఉన్నానని... కంపెనీలను తీసుకువచ్చానన్నారు. ఆ తర్వాత పరిశ్రమలను కూడా తెచ్చానన్నారు. ఇప్పుడు సైబరాబాద్ ఒక చరిత్ర అన్నారు. హైదరాబాద్‌లో తాను రాక్ గార్డెన్‌ను ఏర్పాటు చేశానని చెప్పారు. ఈ సైబరాబాద్ మహా నగరం ఎలా ఉండేదో చెప్పడానికి రాక్ గార్డెన్ ఏర్పాటు చేశానన్నారు.

### ల్యాండ్ పూలింగ్‌లో విన్ విన్ పద్ధతి

తాను చేపట్టిన ఏ ప్రాజెక్టు అయినా విన్-విన్ పద్ధతిలోనే ముందుకు సాగామన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చిన వారు కూడా సంతోషంగా ఉండాలన్నదే తన ఉద్దేశమన్నారు. శంషాబాద్ తదితర ప్రాంతాల్లో అలాగే ముందుకు సాగామని చెప్పారు. అమరావతిలోనూ అదే విధంగా ల్యాండ్ పూలింగ్ నిర్వహించామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ల్యాండ్ పూలింగ్ అమరావతిదే అన్నారు. వరల్డ్ బ్యాంక్ దీనిని ఓ కేస్ స్టడీగా చూపించిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా రాజధానికి భూమి ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగేలా వ్యవహరించామన్నారు.

### సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చింది

రాజధాని రాష్ట్రం మధ్యలో ఉండాలని జగన్ ఆనాడు చెప్పారని... ఇక్కడ ఇల్లు కూడా కట్టుకున్నారని... కానీ ఆ తర్వాత ఆయన ఏం చేశారో అందరూ చూశారని విమర్శించారు. రాజధాని నిర్మాణానికి బ్యాంకులు ముందుకుద

వచ్చి... మన రాజధాని ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చారన్నారు. రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్ ఇచ్చిందన్నారు. సింగపూర్‌తో ఎంవోయూ కూడా కుదుర్చుకున్నట్లు చప్పారు. సీడ్ క్యాపిటల్ ఏరియాతో పూర్తి వివరాలతో మాస్టర్ ప్లాన్ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం 9 నగరాలను అమరావతిలో ఏర్పాటు చేశామన్నారు.

# ఢిల్లీ పర్యటనకు బయలుదేరిన చంద్రబాబు... ఉదయం ప్రధానితో భేటీ

**ఉదయం 10.15కు ప్రధానితో భేటీ కానున్న చంద్రబాబు**

**ఏపీకి ఆర్థిక సాయం, ఇతర అంశాలను ప్రధానికి వివరించనున్న ఏపీ సీఎం**

**అమిత్ షా, నిర్మలా సీతారామన్‌లతోనూ భేటీ**



ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రేపు ప్రధాని నరేంద్రమోదీతో భేటీ కానున్నారు. రేపు ఉదయం 10.15 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సాయం, ఇతర అంశాలను ప్రధానికి వివరించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలుస్తారు. ఆ తర్వాత కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అవుతారు. పోలవరం, అమరావతి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి నివేదిక ఇవ్వనున్నారు.

### ఢిల్లీ పర్యటనకు బయలుదేరిన సీఎం

చంద్రబాబు ఈరోజు సాయంత్రం ఢిల్లీ పర్యటనకు బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర పునర్నిర్మాణానికి దోహదపడే అంశాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకువెళ్తామనే ఉద్దేశంతోనే ప్రజలు తమ కూటమికి 164 సీట్లు ఇచ్చారన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం అందరి బాధ్యత అన్నారు.

# ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడు.. అతడిని చుట్టుముట్టి దాడి చేసిన వీధి కుక్కలు..

**సంగారెడ్డి జిల్లా శ్రీనగర్ కాలనీలో ఘటన**

**ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిపై ఒక్కసారిగా వీధి కుక్కల దాడి**

**బాలుడి కేకలు విని పొరుగింటి వ్యక్తి రావడంతో పారిపోయిన శునకాలు**

**సీసీటీవీ కెమెరాల్లో రికార్డయిన ఘటన దృశ్యాలు**



తెలంగాణలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా ఒంటరిగా కనిపిస్తే చాలు.. దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇక చిన్నారుల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటికే పలు సంఘటనలలో కుక్కల దాడుల కారణంగా పలువురు చిన్నారులు ప్రాణాలొదిలారు కూడా. వీధి కుక్కల దాడులతో చిన్నపిల్లలు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాజాగా ఇదేకోవలో సంగారెడ్డి జిల్లాలో మరో సంఘటన చోటుచేసుకుంది. ఇటీవల పఠాన్ చెరు మండలంలో కుక్కల దాడిలో ఓ బాలుడు చనిపోయిన సంఘటనను మరువక ముందే ఇప్పుడు మళ్లీ జిల్లా కేంద్రంలో మరో ఘటన చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి పట్టణంలోని 12వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఓ బాలుడిపై ఒక్కసారిగా ఆరు వీధి కుక్కలు దాడి చేశాయి. బాలుడు వాటి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసినా వెంబడించి మరీ కరిచాయి. దాంతో బాలుడు గట్టిగా అరిచాడు. బాలుడి కేకలు విన్న పొరుగింటిలో ఉండే వ్యక్తి వెంటనే పరిగెత్తుకు వచ్చి కుక్కలను తరిమివేశాడు. అయితే, అప్పటికే బాలుడిని కిందపడేసి వీధి కుక్కలు బాగా రక్కేశాయి. వాటి దాడిలో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన బాలుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా బయటకు రావడంతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు కోరుతున్నారు.

# ఉప్పాడలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మూడో రోజు కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జనసేనానికి స్థానిక నేతలు, జనసేన కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇక ఈ పర్యటనలో భాగంగా ఆయన సూరప్ప తాగునీటి చెరువు, వాకతిప్ప ఫిషింగ్ హార్బర్‌తో పాటు ఉప్పాడలో కోతకు గురైన తీర ప్రాంతాన్ని పరిశీలించారు. తుపాన్ పరిస్థితులపై ఫొటో గ్యాలరీని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా తీర ప్రాంతం కోతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పవన్ అధికారులతో చర్చించినట్లు సమాచారం. సాయంత్రం పిఠాపురంలో వారాహి సభలో పవన్ పాల్గొననున్నారు. ఈ సభలో డిప్యూటీ సీఎం హోదాలో ఆయన ఇచ్చే ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా వచ్చిన 'కూ' మూత!

**ఆర్థిక ఇబ్బందులతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవస్థాపకుల ప్రకటన**

**డైలీహంట్ సహా వివిధ కంపెనీలతో విక్రయానికి చర్చలు జరిపినా విఫలం**

**2020లో 'కూ'ను ప్రారంభించిన అప్రమేయ రాధాకృష్ణ, మయాంక్ బిదావత్కా**

**10కి పైగా భాషల్లో అందుబాటులో ఉన్న ఫస్ట్ ఇండియన్ మైక్రోబ్లాగింగ్ సైట్‌గా గుర్తింపు**

**దాదాపు 60 మిలియన్ డౌన్‌లోడ్‌లు జరిగిన వైనం**




'ఎక్స్' (ట్విట్టర్)కు ప్రత్యామ్నాయంగా వచ్చిన స్వదేశీ మైక్రోబ్లాగింగ్ 'కూ' మూతపడింది. ఆర్థిక ఇబ్బందులతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవస్థాపకుడు అప్రమేయ రాధాకృష్ణ, కోఫౌండర్ మయాంక్ బిదావత్కా లింక్డ్‌ఇన్‌లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ఆన్‌లైన్ మీడియా సంస్థ డైలీహంట్ సహా వివిధ కంపెనీలతో విక్రయానికి చర్చలు జరిపినా అవి విఫలం కావడంతో తాజాగా తమ కార్యకలాపాలను నిలిపి వేసింది. టైగర్ గ్లోబల్, యాక్సెల్, 3%శీఅవ%4 క్యాపిటల్, కలారి క్యాపిటల్, బ్లూమ్ వెంచర్స్ వంటి ప్రముఖ పెట్టుబడిదారుల నుండి %వి%50 మిలియన్లకు పైగా సేకరించినప్పటికీ కూ తన వినియోగదారుల సంఖ్యను పెంచుకోలేకపోయింది. దీంతో గతేడాది ఆదాయాన్ని సంపాదించడానికి చాలా కష్టపడింది. ఇక 2020లో అప్రమేయ రాధాకృష్ణ, మయాంక్ బిదావత్కా దీన్ని స్థాపించగా దాదాపు 60 మిలియన్ డౌన్‌లోడ్‌లు జరిగాయి. 10కి పైగా భాషల్లో అందుబాటులో ఉన్న మొట్టమొదటి ఇండియన్ మైక్రోబ్లాగింగ్ సైట్‌గా ఇది గుర్తింపు పొందింది. ఈ యాప్ లోగో కూడా దాదాపు ట్విట్టర్‌ను పోలి (పక్షి) ఉంటుంది.

కాగా, రైతు ఉద్యమ సమయంలో అకౌంట్ల బ్లాకింగ్ విషయంలో ట్విట్టర్‌తో కేంద్రానికి ఘర్షణ నెలకొన్నప్పుడు కూ బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రులే స్వయంగా దీన్ని ఆత్మనిర్భర్ యాప్‌గా ప్రమోట్ కూడా చేశారు. దీంతో తక్కువ సమయంలోనే 'కూ'కు వినియోగదారుల సంఖ్య భారీగా పెరిగింది.

ఈ క్రమంలో నైజీరియా, బ్రెజిల్ వంటి దేశాలకు కూడా తన కార్యకలాపాలను విస్తరించింది. కానీ, ఆ తర్వాత ఆర్థిక కష్టాలు చుట్టుముట్టడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి చేరింది. వాటి నుంచి బయటపడేందుకు వివిధ కంపెనీలతో చర్చలు జరిపినా ఫలితం లేకుండా పోయింది. చివరకు మూసివేతకు దారితీసింది.

# డీకే శివకుమార్ తో వైఎస్ షర్మిల భేటీ

**ఈ నెల 8న తన తండ్రి వైఎస్ 75వ జయంతి కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానం**

**విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడి**

**ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ సహా మరికొందరికి ఆహ్వానాలు**



ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల బుధవారం కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో సమావేశమయ్యారు. బెంగళూరులోని ఆయన నివాసానికి చేరుకున్న షర్మిల ఈ నెల 8న తన తండ్రి, ఉమ్మడి ఏపీ దివంగత సీఎం వై.ఎస్. రాజశేఖరరెడ్డి 75వ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. షర్మిల ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహను సైతం ఆహ్వానించారు. గతంలో తన తండ్రి పేరిట వైఎస్సార్ తెలంగాణ పార్టీని షర్మిల ఏర్పాటు చేయడం తెలిసిందే. అయితే 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి సహకరించారు. అలాగే ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఆమెకు ఏపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అలాగే లోక్ సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేసేందుకు వీలుగా కడప ఎంపీ టికెట్ కూడా ఇచ్చింది. అయితే ఆమె పరాజయం పాలయ్యారు.

# ఏపీకి ప్రత్యేక హోదాపై స్పందించిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

**ప్రత్యేక హోదా తీర్మానాలు చేస్తే ఇచ్చేది కాదని వ్యాఖ్య**

**హోదాపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రధాని మోదీ అని వెల్లడి**

**బీహార్ రాష్ట్రానికి ఇదే వర్తిస్తుందని స్పష్టీకరణ**



ప్రత్యేక హోదా... రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానాలు చేసినంత మాత్రాన ఇచ్చేది కాదని, అలా అయితే దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా చేస్తాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ కార్యాలయంలో 'అమ్మ' పేరుతో ఆయన మొక్క నాటారు. అనంతరం మాట్లాడుతూ... ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై తాను ఇప్పుడే ఏమీ చెప్పలేనన్నారు. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రధాని మోదీయే అన్నారు. బీహార్ రాష్ట్రానికీ ఇదే వర్తిస్తుందని స్పష్టం చేశారు. హోదా ఎందుకు ఇవ్వలేదో గతంలోనే స్పష్టంగా చెప్పామన్నారు. ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నట్లు చెప్పారు. ఆ నిధుల ద్వారా ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. ఏపీ అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలో ఆలోచించి ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం కారణంగా పోలవరం సమస్యల్లో ఉందన్నారు. పోలవరం నిర్మాణానికి కేంద్రం సహకారం ఉంటుందన్నారు.

# వివేకా హత్య కేసులో కీలక సాక్షి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

**వైఎస్ వివేకా హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న**

**గత కొంతకాలంగా శ్వాసకోస సమస్యతో ఇబ్బంది పడుతున్న రంగన్న**

**ప్రస్తుతం పులివెందుల ఏరియా ఆసుపత్రిలో రంగన్నకు వైద్యం**



కడప మాజీ పార్లమెంట్ సభ్యుడు వైఎస్ వివేకా హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోస సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో రంగన్నను పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అతడిని కడప రిమ్స్ కు రిఫర్ చేయడంతో అక్కడి తరలించడం జరిగింది. కాగా, 2019 మార్చి 15న కడప జిల్లా పులివెందుల నివాసంలో వైఎస్ వివేకా దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. కేసును నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితులను గుర్తించి జైలుకు పంపారు. వారిలో ప్రస్తుతం కొందరు బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ కేసులో నిందుతుల్లో ఒకరైన అవినాశ్ రెడ్డి కడప నుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసి మరోసారి గెలుపొందారు. మరో నిందితుడైన దస్తగిరి అప్రూవర్‌గా మారారు.

# బెరిల్ హరికేన్ భయంకర దృశ్యాల్ని.. భార్య అనుష్కకు వీడియో కాల్‌లో చూపించిన కోహ్లీ!

**బార్బడోస్‌లో చిక్కుకుపోయిన టీమిండియా**

**తాను బస చేసిన రిసార్ట్ బాల్కనీలో నిలబడి భార్యకు కోహ్లీ వీడియో కాల్**

**విరాట్ వీడియోలో బెరిల్ తుపాను ప్రమాదకర దృశ్యాలు**




టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై గెలిచి టీమిండియా 13 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని ముద్దాడింది. అయితే, మ్యాచ్ ముగిసి నాలుగైదు రోజులు అవుతున్నా ఇప్పటికీ భారత జట్టు బార్బడోస్‌లో చిక్కుకుపోయింది. దీనికి కారణం బెరిల్ హరికేన్. దీంతో ఆదివారం నుంచి భారత జట్టు మొత్తం బార్బడోస్ హోటల్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీకి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో విరాట్ తన భార్య అనుష్క శర్మకు వీడియో కాల్‌లో తుపాను తాలూకు భయంకరమైన దృశ్యాలను చూపించడం కనిపిస్తోంది. వీడియోలోని దృశ్యాల ఆధారంగా.. సముద్రానికి ఎదురుగా ఉన్న రిసార్ట్‌లో బస చేసిన విరాట్ కోహ్లీ దాని బాల్కనీలో నిలబడి, వీడియో కాల్‌లో తన భార్య అనుష్క శర్మకు బలమైన అలలు, గాలులను చూపించడం వీడియోలో ఉంది. ఒకవైపు నుంచి తుపాన్ దృశ్యాన్ని చూపించిన తర్వాత బాల్కనీకి మరో వైపు వెళ్లడం కూడా వీడియోలో కనిపిస్తోంది. బెరిల్ తుపాను ప్రమాదకర దృశ్యాన్ని మనం ఈ వీడియోలో చూడవచ్చు. ఇక వీడియో తీసిన సమయంలో విరాట్ వైట్ ట్రాక్ ప్యాంట్, బ్రౌన్ టీ-షర్టు, తలపై టోపీ ధరించడం కనిపించింది. ఇక జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి టీమిండియా ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆదివారం

రిజర్వ్ డే కావడంతో భారత జట్టు తర్వాతి రోజు రాత్రి తిరిగి స్వదేశానికి పయనం కావాల్సి ఉంది. అయితే ఈలోగా తుపాను కారణంగా మొత్తం ప్లాన్ రివర్స్ అయింది. దాంతో జట్టు అక్కడే ఇరుక్కుపోయింది. మొత్తం టీమ్‌తో పాటు సహాయక సిబ్బంది, బీసీసీఐ అధికారులు కూడా ఒకే హోటల్‌లో బస చేస్తున్నారు. కాగా, తాజా సమాచారం ప్రకారం టీమిండియా రేపు (గురువారం) స్వదేశానికి వచ్చే అవకాశం ఉంది.

# ఎట్టకేలకు స్వదేశానికి పయనమైన టీమిండియా!

**బెరిల్ హరికేన్ కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియా**

**ఎయిరిండియా ప్రత్యేక ఛార్టర్ ఫ్లైట్‌లో బార్బడోస్ నుంచి బయల్దేరిన రోహిత్ సేన**

**క్రికెటర్లు, సిబ్బంది కోసం ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేసిన బీసీసీఐ**




టీ20 ప్రపంచకప్ ముగిసినప్పటికీ బెరిల్ హరికేన్ కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియా ఎట్టకేలకు తిరిగి స్వదేశానికి పయనమైంది. అక్కడున్న అడ్డంకులన్నీ తొలిగాక, బీసీసీఐ ఏర్పాటు చేసిన ఎయిర్ ఇండియాకు చెందిన ప్రత్యేక ఛార్టర్ ఫ్లైట్‌లో బార్బడోస్ నుంచి రోహిత్ సేన ఢిల్లీకి బయలుదేరింది. వీరితో పాటు భారత్ కు చెందిన మీడియా ప్రతినిధులు కూడా ఉన్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) క్రికెటర్లు, వారి కుటుంబ సభ్యులు, కోచ్‌లు, మీడియా సిబ్బంది కోసం ఈ ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా బుధవారం సాయంత్రం బార్బడోస్ నుండి ప్రత్యేక చార్టర్డ్ ఫ్లైట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇక బీసీసీఐ కార్యదర్శి జై షా మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అటు ఏఎన్ఐ టీమిండియా ఆటగాళ్లు, సిబ్బంది బార్బడోస్‌లో విమానం ఎక్కుతున్న వీడియోను షేర్ చేసింది. "భారత క్రికెట్ జట్టు బార్బడోస్ నుండి బయలుదేరింది. ఈ బృందం జులై 4న తెల్లవారుజామున ఢిల్లీకి చేరుకుంటుంది" అని తన 'ఎక్స్'(ట్విట్టర్) పోస్టులో రాసుకొచ్చింది.

# ఆ రాత్రంతా కన్నీరు పెట్టుకున్నా: గౌతం గంభీర్

**1992 వరల్డ్ కప్ సమయంలో తనకు 11 ఏళ్లని చెప్పిన గంభీర్**

**ఆ మ్యాచ్‌లో భారత్ ఒక పరుగు తేడాతో ఓడటంతో కన్నీరుమున్నీరయ్యానని వెల్లడి**

**అంతటి భావోద్వేగం మరెప్పుడూ కలగలేదని వ్యాఖ్య**

**భారత్‌కు ప్రపంచకప్ అందించాలని అప్పుడే నిర్ణయించుకున్నాన్న గంభీర్**



భారతీయులకు క్రికెట్ ఓ మతం.. తీవ్రమైన భావోద్వేగం! భారత్ గెలిస్తే వచ్చే ఆనందం, ఓడితే కలిగే వ్యధ మాటలకు వర్ణనాతీతం. ఇక టీమిండియా స్ఫూర్తిగా అనేక మంది యువత క్రికెట్‌లో కాలుపెట్టారు. అయితే, ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్ పదవికి పోటీ పడుతున్న మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ చిన్నతనంలో తనకు ఎదురైన అనుభవాన్ని మీడియాతో పంచుకున్నాడు. 1992లో ఆస్ట్రేలియాతో వరల్డ్ కప్ ఫైనల్ సందర్భంగా తాను తీవ్ర భావోద్వేగానికి లోనైనట్టు చెప్పుకొచ్చాడు. నాటి మ్యాచ్‌లో భారత్ ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. "అప్పటికి నాకు 11 ఏళ్లు. మ్యాచ్ చూసి ఆ రాత్రంతా నేను కన్నీరుమున్నీరయ్యాను. ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని, భారత్‌కు ప్రపంచకప్ అందించాలని నిర్ణయించుకున్నాను. 1992లో నేను చేసిన ప్రతిన 2011లో నెరవేరింది. ఆ తరువాత కూడా అనేక సార్లు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాను కానీ కన్నీరుపెట్టుకోలేదు. నాటి మ్యాచ్‌లో వెంకటపతి రాజు రన్ అవుట్ అవడంతో భారత్ ఒకే ఒక పరుగు తేడాతో ఓడిపోయింది" అని చెప్పుకొచ్చాడు. బ్రిస్బేన్‌లో జరిగిన నాటి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. వానతో ఆటకు ఆటంకం ఏర్పడడంతో భారత్‌కు 235 పరుగుల సవరించిన టార్గెట్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో చివరి వరకూ పోరాడిన భారత్ ఒక్క పరుగు తేడాతో కప్పు చేజార్చుకుంది.

ఇక 2007లో ఐసీసీ టీ20 ఫైనల్స్‌లో అద్భుతంగా పరుగులు రాబట్టిప గంభీర్.. టీమిండియా 2011 ప్రపంచకప్ టైటిల్ గెలుపులో ధోనీతో కలిసి కీలకపాత్ర పోషించాడు.

## కేన్స్ అరంగేట్రంపై కియారా అద్వానీ బిగ్ స్టైల్ స్టేట్‌మెంట్!



# తమన్నా-రాశి.. గ్లామర్ యుద్ధం



ఆరణ్మయి.. తమిళంలో ఫ్రాంఛైజీగా మారిన హార్రర్ కామెడీ మూవీ. తెలుగులో ఎప్పుడో అరగదీసి పక్కన పడేసిన ఈ జానర్‌ను తమిళ దర్శకులు మాత్రం ఇంకా వదిలిపెట్టట్లేదు. ముఖ్యంగా సీనియర్ దర్శకుడు సుందర్.సి అయితే చాలా ఏళ్లుగా ఈ ఫ్రాంఛైజీని నమ్ముకునే కెరీర్‌ను సాగదీస్తున్నాడు. 'ఆరణ్మయి' హిట్టయినా.. ఆ తర్వాత వచ్చిన సినిమాలేవీ కూడా గొప్ప ఫలితాలేమీ అందుకోలేదు. కానీ సుందర్ మాత్రం అవే కథలను ఇటు అటు తిప్పి సినిమాలు తీస్తూనే ఉన్నాడు. 'ఆరణ్మయి' ఫ్రాంఛైజీలో ఇప్పటికే మూడు సినిమాలు రాగా.. నాలుగో సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ వేసవిలోనే రిలీజ్ పెట్టుకున్నారు. ఈ సినిమాల్లో హార్రర్, కామెడీతో పాటు గ్లామర్ డోస్ కూడా బాగానే ఉంటోంది. ఈ సినిమాలు సేల్ కావడానికి కూడా అదే కారణం.

'ఆరణ్మయి-3'లో రాశి ఖన్నాను చాలా గ్లామరస్‌గా చూపించి యూత్‌ను మెప్పించాడు సుందర్. 'ఆరణ్మయి-4'లోనూ రాశి పాత్రను కొనసాగిస్తున్నాడు. ఆమెకు తోడు మిల్కీ బ్యూటీ తమన్నాను కూడా రంగంలోకి దించాడు సుందర్. వీళ్లిద్దరి గ్లామర్ లుక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకరిని మించి ఒకరు సెక్సీగా కనిపిస్తున్న ఒక పోస్టర్ యూత్ దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. రాశి, తమన్నా ఇద్దరి కెరీర్లూ ఇప్పుడు డల్లుగా నడుస్తున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే వారి రేంజ్ పడిపోయింది. మిడ్ రేంజ్ సినిమాలక పరిమితం అవుతున్నారు. అయినా ఇప్పుడున్న రేంజ్ ఇంకా తగ్గకుంటే చాలన్నట్లు ఉంది పరిస్థితి. అందుకే 'ఆరణ్మయి-4' లాంటి సినిమాలు క్లిక్ అవడం కీలకం. సినిమాలో ఇద్దరూ ఒకరితో ఒకరు పోటీ పడి గ్లామర్ విందు చేసినట్లు కనిపిస్తోంది. మరి ఈ సినిమాకు వారి గ్లామర్ ఏమేర ప్లస్ అవుతుందో చూడాలి.

## పూనమ్ బజ్వా యొక్క సండేజ్ క్లిక్‌లు: సరళమైన ప్పటికీ అద్భుతమైనవి!



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com